ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1953 సం॥ మేనెల 10-వ తేదీ ఆదివారము

కథానిక:

ఏ ది ము ం దు

—శ్రీ డొంకాడ రామలింగస్వామి—

అంతవరకూ నే నా విషయంగురించి ఆలోచించలేదు ఆలోచింపవలసిన అగత్యం కూడా లేకపోయింది పొరపాటున ఏ ప్రసక్తిలోనో ఆ విషయం వచ్చినా అది వాకరతి జీవితపరంగా తోచలేదు కాని హఠాత్తుగా యింటినుంచి ఆ పుత్రరం వచ్చిన నాటినుంచీ నాలో ఏవేవో భావాలు పుట్టడం ప్రారంభించేయ్

వివాహం యీనాడు అవసరం కాకపోయినా నేపయినా తప్పదన్న సత్యాన్ని గ్రహించగానే నన్ను అనేక ప్రశ్నపరంపరలు ఎదుర్కొన్నాయ్ ఏ స్త్రీనో ప్రేమించి,ఆమెచే ప్రేమింపబడి తర్వాత 'ప్రణయవివాహం' చేసుకోవాలా, లేకపోతే ముక్కూముఖం తెలియని ఏ యువతినో ముందు పెళ్ళి చేసుకొని తర్వాత ప్రేమించాలా? ఏదిముందు, ప్రేమా పెళ్ళా అన్న ప్రముఖ సమస్య నన్ను పీడిస్తూంది

నూనాన్న, నూ శాతముత్తాత మొదలైన పెద్దలంతా బాల్యవివాహపు రోజుల్లో, ఆ పురాణయుగాల్లో, ఏ రెండో సంవత్సరం వయస్సులోనో, ప్రేమంటే ఏమిటో తెలియని ది నాల్లో వివాహం చేసుకుని, తర్వాత తమ భార్యలను ప్రేమించో ప్రేమించకో విడ్డన్నీ నూడా కన్నారు. బహుశా మీ పెద్దలూ అంతే నమకుంటాను తమ సమర వైయోగ్య కళాబంధంలో, రజస్వలా సంతరం వివాహాల కాలంలో, నా గత యుగంలో కూడా నాలాంటి సంస్కార యువకుడు, విద్యాధికుడు అలా పాత చింతకాయపచ్చడి ఫక్కీలో పెళ్లి చేసుకుంటే మరి నా మానవత్వం ఏమైపోతుంది? ఈ మధ్య ఒక యింగ్లీషు నవలలో చూపేను అందులో హీరో ఫ్లోరా (అమ్మాయిని హోటల్లో చూచి, ప్రేమిస్తాడు పెళ్లి చేసుకుంటాడు ఇంకొక హిందీ చిత్రంలో కథానాయకి యువకుణ్ణి రైలు బండిలో కలుసుకొని ప్రేమిస్తుంది వివాహం చేసుకుంటుంది. మా కాలేజీలో ఏ విద్యార్థినీనో విద్యా మొదట ప్రేమ తర్వాత పెళ్లి, యీ రోజుల్లో ఏ ప్రతిక్రిక తిరగవేసినా ప్రేమించి పెళ్లాడాలి అన్న సిద్ధాంతి మే! అదీ ఆదర్శ వివాహమంటే అంటేగాని మన పెద్దలు చేసుకున్నా మన పెళ్లి, కన్నారు విడ్డన్నీ అశాస్త్రీకంగా, ఏమిటీ దయా జనం ఇన్ని కారణాంతరాలచేత నేను కూడా అసముచిత నిర్ణయానికి రాక తప్పలేదు.

ప్రేమించాలి ప్రేమింపబడాలి కాని ఎవరిని,ఎవరిచేత ప్రేమింపబడాలి అంజనంచేసి చూపినట్టు చూపాలేక నేనుంటేగది పరిసర ప్రాంతాల పన్నిండు టపీ గాలించి పారేసేను మొదటగా కడపకు వాసంటి యువకునికి తగ్గ వధ తెలు ముగ్గురు కన్పించేరు, ఆత్రిమార్తల్లో ఏమార్తిని ప్రేమించడం, రాణీ నా, రాణీనా రాణీ మణినా? అనుగుర్రి లోనూ పరిపూర్ణత్వం లోపించడంవల్ల ఏనిర్ణయానికీ రాలేక పోతున్నాను

రాణి, రాణీలు నాతో పే కాలేజీలో చదువుకుంటున్నారు రాణి, గొప్ప అందకత్తె కాకపోయినా కురూపీ నక్షత్రం కాదు చదువు సంధ్యల్లో మంచి తెలివైనపిల్ల, కాజకియ, పారస్త్రీత విజ్ఞానముంది పేద భాషల్లో సామాన్యంగా కన్పిస్తుంది రాణి నిజంగా అరదాలరాణి! పాశ్చాత్య నాగరికత ఆమెలో పూర్తిగా ప్రతిబింబిస్తుంది ముంచి చురుకైన యువతి, కాలేజీ ఉత్సవాల్లోను, ఆటలపాటలలోను, వివిధ పోటీలలోను అత్యుత్సాహంతో పాల్గొంటుంది. మణి మాగదెదురుగా ఉన్న స్త్రీ డెరుగారమ్మాయి సౌందర్యంలో విజ్ఞానంలో, పేషభషల్లో సమానురాగా ఉంటుంది ఇంగ్లీషులో కోయిలనుమించిపోతుంది, ఇదీ రాణి సంగతి క్లుప్తంగా ఒక వారంరోజులు దీర్ఘాలోచన చేసి చివరకు సౌందర్యానికి దాసుణ్ణీఅయిపోయాను రాణిని రాణిగా చేసుకోవాలని నిశ్చయించుకున్నాను

ఆమెకు ఏరోజులేదిది నా రూంమేటు గోపాలాన్నీ కాస్తపోన్, ఫేస్ పౌడరూ అడిగేవరికి వాడు ప్రశ్నార్థకంలో ముఖంపెట్టేడు రోజూపాశ్చాత్య నాగరికతను, పవిత్ర వేషభాషలను విలాసవస్తువులను పట్టుకొని దూదియేకి పట్టు ఏకిపారేసే నాలాంటి పచ్చి పదహారణాల భారతీయుడు అటువంటి అలంకరణ వస్తువులకోసం చెయ్యి చాచడూ అంటే వాడాంతివిడ్డూర పడడం సాంతంతి చోద్యమనిపించలేదు

ప్రతిరోజూ కాలేజికి తప్పనిసరిగా ఒక అయిదునిముషాలో, పదినిముషాలో ఆలస్యంగా వెళ్ళేవాడిని దాని కేమీ చెప్పుకోదగ్గ కారణంలేదు, అది నాకొక దురభ్యాసం కాని ఆ రోజు ప్రత్యేకత! పదిగంటలకే కాలేజీఅయితే పే వాదినం తొమ్మిదిన్నర గంటలకే వెళ్ళేను లేకపోతే మనకు కావలసిన పద్ధతిలో, కావలసిన చెంచీలో ఆ స్థలం దొరుకుతుందా? ఆ చెంచీకోసం ఆ స్థలాలకోసం మా కాసు విద్యార్థుల్లో ఎన్నెన్ని యుద్ధాలు జరుగుతయో మీకెం తెలుసు వాటికోసం ఎందరో పోటీదారులుంటారు! నా అదృష్ట వశాత్తు నేనారోజు వేగంగా వెళ్ళేసు కాబట్టి నాకు కావలసినవలనే దొరికింది—విద్యార్థినులు కూర్చుండే చెంచీ కెదురుగా!

కథానిక: ఏ ది ము ం దు — శ్రీ డొంకాడ రామలింగస్వామి

లెక్చరర్ క్లాసులోకి వచ్చేసరికి అడపిల్లలుకూడా వచ్చిచూస్తున్నారు. ఉపన్యాసకుడు పాఠాన్ని ప్రారంభించేడు నాకెదురుగా రాణి కూర్చుంది! ఉపన్యాసమేదో చిన్నకోలపాటలా విన్పిస్తూంది నేనా ప్రపంచంలోలేను రాణీ ముఖారవిందాన్ని చూస్తూ, ఆమె సౌందర్యాన్ని భావకవులు చెబుతారే అలా జాలువంటూ కూర్చున్నాను అలా తన్మయత్వంలో ఎంతసేపున్నానో తెలియదు కాని, నా ఉక్కపై పే కూర్చున్న రామమోహన్ చేతితోటంతో తెలోధంగకుయింది

"ఒరేయ్ అవతరం, లెక్చరర్ చూస్తున్నాడు" అన్నాడు ముఖం తిప్పిచూచేను కళ్ళెఱ్ఱచేసి చూస్తున్నాడు ఉపాధ్యాయుడు! నిలువునా నీరయిపోయేను, ప్రేమోద్రేకం చల్లారింది ముఖంతిప్పుకొని టేబులుమీద కలంతీసి నోటుబుక్కు తెరిచేను. ఏవేవో పెద్ద తిలపులు తిలలో తిరుగుతున్నాయ్ ఈయన పెళ్ళి ప్రస్తావన తోడిపోస్టుచేస్తే - ఆమ్మో యింకా ముంది, కాలేజీమండి డిస్మిస్ చేసెయ్యగా అవలయాన, ఆ విషయాన్ని గ్రహించేశా! ఆనుమానించి నా చెవ్వుతాడా? ఒక విద్యార్థి జీవితాన్ని నాశనం చెయ్యడానికి, ఆయన ఎంత విద్వాతీణ్యంగా ప్రవర్తిస్తాడా?

ఇంతలోగంటయింది లెక్చరర్ వెళిపోయేడు ఆయన వెనుక నే విద్యార్థినులుకూడా వాళ్ళ వెయిటింగు రూముకువెళ్ళిపోయేరు చాలా కాలేజీల్లో యిదొక దురలవాటు—గంటకగానే ఒక ఉపన్యాసకుడు క్లాసుముంచి వెళ్ళి మరొక ఉపన్యాసకుడు వచ్చేలోపున ఆ ఖాళీయిదు నిముషాలూ క్లాసులో కూర్చుంటే కొంపమునుగుతుందన్నట్టు ఆడపిల్లలుకూడా తమ విశ్రాంతి ముందిరానికి వెళ్ళి కూర్చుంటారు. అయినా విద్యార్థినీ దరులు మాత్రం అంతతిక్కవ వాళ్ళు, వాళ్ళవంతసులధంగా విడిచిపెటడానికి అక్కడుకూడా బెర్రాయి దండెత్తడానికి, వాళ్ళ వెయిటింగురూం గుమ్మం ముందు అటూ ఇటూ గనీతిరుగుతూ, ఒక్కొక్కప్పుడు ఎదురుగా నిల్చొని 'హోజాలు కొట్టారు.

నేను కూడా ఆరణరంగంలోకి మూకడమా వద్దా అని ఆలోచిస్తూంటే గంటయి పదినిముషాలయిపోయింది ఉపాధ్యాయులు, విద్యార్థినులు తమతమ క్లాసులలోనికి వెళ్లిపోతున్నారు ఇంకా ఆలస్యం చేస్తే ఛాన్సు దాటిపోతుందని ఐయలు దేరేసు మధ్యలో ధైర్యంచాలక ఒక అయిదు నిముషాలాగి మరొకసారి తీవ్రంగా ఆలోచించి ముందంజవేసేను విశ్రాంతి మందిరం చేరాను కాని రోజూ నిలిపించే కోలాహలం లేదాయాడు ఎవరూ లోపలున్నట్టు లేదు బహుశా ఆడపిల్లంతా క్లాసులకు వెళ్లిపోయిఉంటారు అయినా పొరపాటున ఏకడుపు కొప్పి వచ్చే ఒక పక్షీ ఉండి పోకూడదా అన్న ఆశతో గుమ్మం వద్దకు వెళ్లి లోనికి తొంగిచూసేను.

అమానుషం అక్రమం దౌర్జన్యం! అధ్యక్షం చూడగానే గుండాగి పోయింది శిలా ప్రతిమనై పోయేను పవిత్ర విద్యాలయంలో, పూజ్యపాదులైన ఉపాధ్యాయుల బిగి కౌగిలిలో రాణి! మీరు నమ్ముతారా? నమ్మరు! కాని నాకు అర్థమైంది క్లాసులో ఆ ఆచార్యుల వారెందుకు నాపైపంతి క్రోధంగా చూపేడో-నా పైపథను ప్రణయ రంగమంచి వినుకంజ వేసేను అదే నా తొలి అనుభవం

నేను ప్రేమించాలనుకున్న-కాదు, నేను గాఢంగా ప్రేమించిన రాణి చెయ్యిదాటి పోయినంత మాత్రాన ప్రేమించి పెళ్ళాడు! అన్న నా తీర్మానానికి వీళ్ళు వదులుకోవడమేకి అది నా బొందిలో ప్రాణముండగా అసంభవం ఆమె కాకపోతే మరొక యువతి నా మణిని ప్రేమిస్తాను, ప్రేమింపబడతాను, వివాహం చేసుకుంటాను

ఆమె మా గది కెదురుగా ఉన్న డాబా యింటిలో ఉందని చెప్పేను కదూ రోజూ సాయంత్రం అయిదు గంటలకు డాబా మీదికి వచ్చి కుర్చీ మీద కూర్చొని ఏవో పత్రికలు చదువుతుంది అదే సమయానికి నాకు రోజూ బీచికి వెళ్ళే దురభ్యాస మొకటుంది అయినా యిటువంటి ప్రణయ వ్యవహారాల్లో అలవాట్లంటూ కూర్చుంటే కార్యాలు సఫల మౌతాయా? అవసరానికి పాత అలవాట్లు మార్చుకొని కొత్తలవాట్లు నేర్చుకున్నాను ప్రతిదినం సాయంత్రం గది విడిచి పెట్టకుండా ఆమెకోసం వీటు కాయడం, ఆమె వచ్చిన తర్వాత ఆమె వలన చూస్తూ గుటకలు మింగుతూ కూర్చోడం దిన చర్యలయి పోయేయ్ ఆమె నోటో విధంగా కనుసౌంజ్ఞలద్వారా నా ప్రణయ వందేళాన్ని అందించాలని నా తాపత్రయం రోజూ బాగా పరితప్పదనుని నిశ్చయించుకుని వాడిని కాని ముని కన్పించగానే చప్పగా జల్లారిపోయే వాడిని ధైర్యంచాలక చాలారోజులు అలా కొట్టుకున్నాను ప్రణయ సాగరంలో జారి తేన్నూ తెలియక రోజులు మెల్ల మెల్లగా గడిచిపోతున్నాయ్ చివరకు రెండు మాసాలనంతరం ఒకనాడు ధైర్యాన్నంతా కేంద్రీకరించి, యితర మార్గాలు లాభం లేదని, పదిపేజీల ప్రేమలేఖ నొకటి పదిరోజులు కూర్చొని పదిలంగా రాసి విసిరేసు దాకా మీదికి ఆమె చిరునవ్వుతో స్వీకరించింది! నా హృదయం కాంతించింది ఆవాడు ఆనందపరవళ్ళతో ఆనుగిని తియ్యని కలలుకంటూ నిద్రపోయాను మర్నాడు జవాబు విసిరిందామె—కాదు, అది శుభలేఖ! శరీరం ఉప్పొంగిపోయింది ఒక్క గెంతులో కిందపడిన శుభలేఖ వందుకొని ఆత్రతతో విప్పేను

"ప్రియమైన అవతరం గారికి—" అబ్బ 'గారికి' అని గౌరవించడం తోటే ప్రియుణ్ణి ప్రియంగా పిలవడంలో సంబోధిస్తే యింకా ఎంత కమ్మగా ఉండేదో ఆ సంబోధన "మీతో చాలకాలం క్రిందటనే చెప్పాలనుకున్నాను" ఆహా! అలాగా అయితే ఆడపెంగవాణ్ణి నేనే ధైర్యం చెయ్యలేకపోతే, ఆమెకు ఏనాడూ అధైర్యం రేకుతున్నాయ్ మరి ఇప్పుడయితే నేం, నేనే ధైర్యం చేసి చెప్పేనుగా! ఆలోచనలతో లాభంలేదనుకుని మళ్ళీ ఉత్తరం చదవడం ప్రారంభించేను

'ప్రియమైన అవతంగారికి—' మీతో చాలాకాలం క్రిందటే చెప్పాలనుకున్నాను మీరు మాత్రం గ్రహించకపోతారా అని భావించాను కాని నా ఆశ ఫలించలేదు మీరింకా యిలా ఒంటరి యువతులను చూచి కిక్కిలేచేస్తూ చేసేరంటే గట్టిగా బుద్ధి చెప్పవలసి వస్తుంది అంతేకాకుండా మీ యింటి యజమానితో చెప్పి గది ఖాళీ చేయిస్తాను జాగ్రత్త ఖబడ్దార్?"

అరరే యిదేం ఖర్మ నేనేం తప్పు చేసేనని యింతరాద్ధాంత సిద్ధాంతం చేస్తుంది ప్రేమించేను, పెళ్ళి చేసుకుంటానన్నాను తప్పా, ఇదొక మహాపరాధమా తనకు నా మీద యిష్టం లేకపోతే లేదని నన్నిత్తంగా చెప్తే నే నేమయినా బలవంతం చేస్తానా ఈ మాత్రందానికి బెదరింపా? పైగా ఒంటరి యువతులతో కిక్కిలేచేస్తలా! ఒంటరిగా కాకపోతే పదిమందిలో ఉన్నప్పుడు ప్రేమకలాపం ప్రారంభించాలా? ఛీ ఛీ పాటుమనిషి! ఈ విషయం యింటి యజమానితో కూడా చెప్తుందా — అమ్మ బాబోయ్, యింకా ఏమైనా ఉందా నాకు అవస్థలూ పడి యీ కొంప సంపాదించేను ఇదికూడా పోతే యిక ఏ రోడ్డు మీదో, ఫేవ్‌మెంట్ మీదో కూర్చొని చదువుకోవాలి ఈ మణికొక గుడ్ బై ప్రేమకొక నమస్కారం-అని పెయ్యి జీవుళ్ళకు మొక్కుకుని బుద్ధిగా మూల కూర్చున్నాను గదిలో చదువుకుంటూ

ప్రేమసంగతి పూర్తిగా మరిచిపోయాను కానియింటినుండి నాకోసం సంబంధం చూస్తున్నట్లు మరొక ఉత్తరం రాగానే వివాహంసంగతి జ్ఞప్తికి వచ్చింది పెళ్ళికోటు ప్రేమించాలన్న పథకం మళ్ళీ ముందుకొచ్చింది ప్రయత్నించు, మళ్ళీ ప్రయత్నించు అన్న గిరీశం గారి పదవాక్కులు చెవులో ప్రతిధ్వనించేయ్ ఈ పారితప్పదనుకున్నాను

వాణియిల్లు ఎక్కడుందో ఒకవారాడామెను వెంబడించి తెలుసుకున్నాను ఆమె రోజూ ఎన్నిగంటలకు యింటినుండి కాలేజికి బయలుదేరుతుందో గమనించేను పరిగ్గా అదే సమయానికి రోజూ వాళ్ళయింటి కెదురుగాఉన్న కిళ్ళీకొట్టువద్ద వాణిని రాకకోసం ఎదురుచూస్తూ నిల్చుంటేవాడిని ఆమెవెనుక కి కాలేజికి వెళ్ళి మళ్ళీఆమెతో ఆ యింటి వరకూ వచ్చేవాడిని ఇలా ఆమెను కురక్షితంగా యింటినుండి కాలేజి వరకూ దిగబెట్టడం, తిరిగి ఆమెను భద్రంగా యింటికి చేర్చడం నాదిన కృత్యమైపోయింది నేనామె వెనుక రిస్తున్నట్లు, ఆమెకోసం తాపత్రయపడుతున్నట్టు కొంతకాలానికామె గ్రహించింది ఆమెతో మాట్లాడి నా ప్రేమను ఏ నాడూ వ్యక్తపరచలేక పోయేను నామూగి ప్రవర్తనకామె తెలివిగా అర్థంచేసుకొని నాహృదయంలోని భావాల నామె గ్రహించగలదని ఆశించేను ఆ ధైర్యమే నాలో నాటుకుపోయిన పెద్దలోపం!

ఒకదినం మామూలుగా ఆకిళ్ళీకొట్టు ముందామెకోసం నిరీక్షిస్తూ నిల్చున్నాను ఇంతలో వాళ్ళనాన్న గారు వాళ్ళయింటిలోనుండి పిలిచేరుచున్ను! భయపడుతూ వాళ్లింటిలోనికి కాని నే వనుకున్నట్లు భయానకంగాలేదాయన ప్రవర్తన! మర్యాదగా కూర్చోమన్నారు కుర్చీచూపిస్తూ

"మీరేం చేస్తున్నారు?"

"కాలేజీలో చదువుకొంటున్నాను బి॥ కాం"

"మీ స్వగ్రామం? మీ నాన్న గారు?" వగైరా ప్రశ్న పరంపరలను కురిపించేరు నా మీద నా గురించి యింతగా ఎందుకు ప్రశ్నిస్తున్నారా అన్న దే సమస్య ఆయన పెళ్లికాని పిల్లతండ్రి పైగా కట్నాలరోజులు! ఇందులో ఆశ్చర్యపడవలసిన విషయమేముంది? ఆయనమాత్రం వెఱ్ఱివాడా నాలాంటి విద్యాధికుడుకోరి కట్నాల తోలికేకుండా తిరకూరా పైను వరించి పెళ్ళిచేసుకుంటానంటే వద్దనగలానికి

"నిన్ను రోజూ చూస్తున్నాను నీతో మాట్లాడాలనుకున్నాను కాకపోతే చదువుకుంటున్నావ్ పైగా మంచికుటుంబం నుంచి వచ్చినట్టున్నావ్ బుద్ధిలేదూ, ఏమిటా వేషం స్టుపిడ్, పెళ్ళికాని పిల్లకంట పడతావా నాకొద్దు! నీలాంటివాళ్ళను నాలుగుతన్ని విడిచిపెట్టాలి ఇదిగో అబ్బాయ్ చెప్తున్నానని మళ్ళీ యీ ప్రాంతంలో కన్పించావంటే మర్డర్ చేస్తాను జాగ్రత్త గెటవుట్! అంటూ స్థాయి హెచ్చించి పళ్ళు పటపటా కొరికేసేను! ఆ విగ్రహాన్ని చూచేసరికి నిజంగా హత్యచేస్తాడేమో అనిపించింది ప్రాణా లెగిరిపోతున్నాయ్ బ్రతుకుజీవుడా అనుకుంటూ పిల్లిలా మెల్లగా జారుకొని వీధిలోపడ్డాను

అతని విచిత్ర ప్రవర్తనేమిటో నా కర్థంకాలేదు నేనేం మహాపరాధం చేసేనని నన్ను బరుకుతాడు? పెళ్లికాని పిల్లకంట పడడం ఒక తప్పా? అయితే పెళ్ళయిన స్త్రీని ప్రేమించాలా! ఛీ ఛీ పాడులోకం! పట్టి అనాగరిక దేశం ఠంక్ గాడ్, ఆయనింకా నన్ను హత్యచెయ్యలేదు బ్రతికిపోయేం! బలుసాకు తినవచ్చాన్నాను గాలు ఈ ప్రేమలేకపోతే, ప్రాణానికీమీ వస్తుంది లేదు మర్నాడు టపాలో ఒక రిజిస్టర్డ్ ఉత్తరం వచ్చింది అర్థాతతో విప్పి చూచేను

"ప్రియమైన అవతంగారికి—" ఇదెవరీ కొంపకి? మరొక మణికొడుకదా! శరీరం చల్లబడిపోతూంది "మీతో చాలకాలము క్రిందటే చెప్పాలనుకున్నాను" అబ్బా ఆ తియ్యని పలుకుల మరుసలో ఎంత విషముంది! ఈసారి పూర్వంలా అవమానం తిని విడిచిపెట్టకూడదు ఈసారి యీలేఖ రాసిన వ్యక్తిమీద తీవ్రమైన చర్యతీసుకోవాలి కోర్టు కెక్కించి పరువునష్టం దావా వేసి మూడు చెరువునీళ్లు తాగించాలని తీర్మానించుకున్నాను మళ్లీ ఉత్తరం చదవడం ప్రారంభించేను

"నేనుకూడా మిమ్మల్ని ప్రేమిస్తున్నాను కాని యింతకాలం నీగ్గుబల్ల చెప్పలేకపోయేను మనదు రదృష్ట వశాత్తు యింతకుముందే నన్ను మామే వత్తకొడుకుకిచ్చి వివాహం చెయ్యాలని నిశ్చయంచేసాయింది మా నాన్న మనస్సు మార్చడం మానవశక్యంకాదు దయచేసి నన్ను మరచిపోండి నిన్న మా నాన్న చర్యకు మన్నించండి-సెలవ్ మీ వాణి"

అలా కుర్చీలో కూలిపోయేను, నా విషాద ప్రణయ గాథను అర్థంచేసుకోవాలని ప్రయత్నిస్తూ, ఎంతసేపు ఆలోచించినా యీ ప్రపంచం పోకడ నాకేమీ అర్థంకావడంలేదు అయినా నా ప్రేమానుభవంనుండి ఒక అమూల్య సత్యాన్నిమాత్రం గ్రహించగలిగాను అది 'ప్రేమించి పెళ్లాడాలి అని తలపోతలాడే నాలాంటి యువకుల కొక దివ్యజ్యోతి-కాగడా!

మనం ప్రస్తుతం హిందూదేశంలో ఉన్నాం మన సాంఘిక వ్యవస్థకూ పాశ్చాత్య సాంఘికాచారాలకూ అసంతమైన వ్యత్యాసముంది మనదేశంలో మనం ప్రేమించడమే, ప్రేమింపబడడమే, ప్రేమకు యీదేశంలో అవకాశాలు లేవు ప్రేమఅన్న పదాన్ని వ్యక్తం చెయ్యడమే మహాపరాధం ఇక్కడ! అటువంటప్పుడు మనం ప్రేమించి పెళ్లిచేసుకోవాలా లేక వివాహం చేసుకొని ప్రేమించాలా అని ఆలోచిస్తూ కూర్చోడం వ్యర్థం ఏదిముందిచదయినా, మనకొక్కటే గత్యంతరం-పెళ్ళి చేసుకొని ప్రేమించుకోవడమే అయితే మన ఆదర్శాలను వదులుకోవాలిసిందేనా అని మీరు అడుగుతారు

చట్కాలాట సిద్ధాంతంతో ముందంజవేయండి మీరు కోరిన యువతికోసం మీరేమీ శ్రమపడకండి మీయింటికొక కార్డుముక్కరాయండి ఆపిల్ల తండ్రివద్దకు ఒక మధ్యవర్తిని (మరా వయస్సు 45 పంటల లోపున ఉండరాదు) పంపండి ఒక్కనిముషంలో కావలసినంత కట్నంతో సహా పిల్లమనూరం నిర్ణయించుకొని మీ యింటికి వచ్చేస్తుంది ఈమంత్రానికి తిరుగులేదు యిది బ్రహ్మాస్త్రం! మనలోవుండే భావివిభేదాలకు ఇంతకంటే విరుగుడులేదు

ఆంధ్రప్రాంతంలో అభివృద్ధి కావలసిన చిన్నచిన్న నీటిపనులు

—శ్రీ సి శేషావతారం

ఆంధ్రదేశంలో కృష్ణా, గోదావరి నదులమీద పెద్దపెద్ద ప్రాజెక్టుల మీదికి ఆంధ్రప్రజలు తమ దృష్టిని కేంద్రీకరించి, ఆంధ్ర జిల్లాలలోని అనేక మధ్యరకం ప్రాజెక్టులకు యివ్వవలసిన ప్రాధాన్యం ఇవ్వడంలేదు

శ్రీకాకుళం, విశాఖపట్టణం,తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలలో చాల ముఖ్యమైన చిన్నచిన్న నీటిపనులున్నవి మూడుజిల్లాలు వేల చదరపు మైళ్ళ ఆయకట్టు (Catchment area) గలిగిన చిన్నచిన్న నదులున్నవి యిందులో ముఖ్యంగా వంశధార జాగావళి, వేదవతి, స్వర్ణముఖి, గోస్తని, శారద, వరాహ, తాండవ, యేలేరు, పంప యర్రకాల్వ మొదలగునవి పేర్కొనదగినవి తూర్పు ఋతుపవనములవలన, పైఋతి ఋతుపవనములవలన ఎక్కువ వర్షపాతంకలిగి శ్రీకాకుళంజిల్లాలో జాగావళి, వంశధారనదులకు అప్రాంతి మొత్తం వర్షపాతంలో సుమారు 75 నుండి 80 శాతములవరకు తూర్పుగోదావరి జిల్లాలో యర్రకాల్వ పేపేసులోని మొత్తం వర్షపాతంలో 60 నుండి 65 శాతంవరకు ఉంటున్నది యిని ఎంతచిన్నవదులైనప్పటికి నీటి నీరు సమంగాను వినియోగింపబడుటలేదు తూర్పుగోదావరిజిల్లాలో, 950 చ॥ మైళ్ల ఆయకట్టు కలిగిన యేలేరువదీనినకు క్రింద పాతకాలపు పద్ధతులతో దాదాపు 60,000 యకరాలుమాత్రం అభివృద్ధిలోనికి తీసుకురాబడింది ఆంధ్రదేశ ప్రదేశంలో 8000 చ॥ మైళ్ల ఆయకట్టు కలిగిన వంశధార నదిక్రింద పాతపద్ధతులతో-పాతకాలపు పద్ధతుల క్రింద పారవుతున్న-50,000 యకరాలమాత్రమే కాని ఈ నదిక్రింద మరొక 2-1/2 లక్షల యకరాలు మొదటిఎంటకు, మరొక 50,000 యకరాలు రెండవ పంటక్రిందను అభివృద్ధి చేయుటకు వీలున్నది అదేవిధంగా జాగావళినది క్రింద అభివృద్ధిచేయుటకు అవకాశంఉన్నది ఈ రెండు నదులను అభివృద్ధిపరచు పథకాలను కలిపి అమలుపరచినచో గరిష్టప్రయోజనం కలుగుతుంది

దట్టంగా అరణ్యములున్న తూర్పు కనుమలలో పుట్టి, పైఋతి ఋతుపవనాలవలన అమితవర్షంకలిగిన ప్రాంతం గుండా పోవుచున్న ఈ నదులలో చాలసంవత్సరములలో జనవరినుండి మార్చివెల్లోగూడ నీరు పారుతూనే ఉంటుంది ఈ నదులు ప్రవహించు ప్రాంతమంతా పారవంతమైన మైదానం అవకట్టులు, డాములు నిర్మాణానికి అనువైనప్రదేశాలు చాలఉన్నవి ఈ ప్రాంతంలో కాల్వలుత్రవ్వటానికి గాని, తదితరపనులు చేయుటకు అయ్యే ఖర్చు సామాన్యంగా ఉంటుంది పాడుగాటి కాల్వలు త్రవ్వవలసిన అవసరం లేదు హెచ్చు ప్రదేశం పొగులోనికి తీసుకొని రావచ్చు

కృష్ణా, గోదావరి డెల్టాలలో నీటి పనుల అభివృద్ధిని చూచి తమ ప్రాంతంలోని చిన్నచిన్న నీటి పనుల అభివృద్ధికి యీ ప్రాంతి ప్రజలు ఎదురు చూస్తున్నారు

యేలేశ్వరం నదికొండలనుండి జయటకు వచ్చినప్పుడు యేలేరునది ఆయకట్టు 900 చ॥ మైళ్ల పాత పద్ధతుల క్రింద, పాత జమీందారీలలోని 60,000 యకరాల మొదటి పంటపొగులో సగటున 1 మైలు ఆయకట్టుకు 66 యకరాలు పాగు చేయబడుతున్నది ఒక స్టోరేజి రిజర్వాయరు నిర్మించబడినచో కృష్ణాగా చమురం లోనికి పోయే నీటిని పద్ధతినియోగం చెయ్యవచ్చు వరదలవలన తిన డెల్టాలో పాటు, గోదావరి తూర్పు డెల్టా ప్రాంతములముంపును నివారించవచ్చు అంటేకాకుండా ప్రస్తుతం పాగవుతున్న ఆయకట్టుకు తోడుగా, మరి 8540 వేల యకరాల భూమిని మాగాణి పొగులోనికి తీసుకు రావచ్చు ప్రస్తుతపు ఆయకట్టుకు పమ్మకంగా నీరు సప్లయి చేస్తూ, 15000 యకరాల భూమిలో రెండవపంటకు నీరు సప్లయి చెయ్యవచ్చు

ఏలూరునుండి యిచ్చాపురం వరకు 300 మైళ్ళ పొడవుగల తీరంలో-వాల్గుజిల్లాలలో — డాములు, ఆనకట్టల నిర్మాణావసరాలు ముఖ్యంగా—కావలసిన కూలీలు నిర్మాణదార్థాలు కావలసినవరకు లభించగలవు

ఈ చిన్నచిన్న స్కీములన్నీ అమలుజరుపుటకు వాల్గయిదు సంవత్సరాలకంటే ఎక్కువకాలం గట్టదు స్కీములు అమలుజరిగినప్పుడు 619700 యకరాల భూమికి నూతనంగా మొదటి రెండవపంటలకు నీరు సప్లయి చేయుటేగాక, వరదముంపునుండి దాదాపు 268300 యకరాల భూమిని రక్షించగలవు 21/2 లక్షల యకరాల మొదటిపంటకు, 50,000 యకరాలు ప్రస్తుతపు ఆయకట్టుకు, 50,000 యకరాలు రెండవపంటకు నీరు సప్లయి చేయుటకు పిలయ్యే వంశధార రిజర్వాయరుకు ఖర్చు 8/9 లక్షలవుతుంది అంటే యకరానికి రు 320 అవుతుంది మిగతా స్కీములుగూడ రాష్ట్రంలోని మిగతా స్కీములతో యించుమించు సమానంగా ఖర్చుకాగలవేకాని ఎక్కువగాదు ఈ పథకం అమలుకు కొన్ని సంవత్సరాలు పట్టవచ్చు

శ్రీకాకుళం - విశాఖపట్టణం జిల్లాలు

ఈ రెండు జిల్లాలలో వంశధార, జాగావళి (వేదవతి, స్వర్ణముఖి జంఝావతి), చంపావతి గోస్తని,శారద, వరాహ మొదలగు చిన్నచిన్న నదులు ప్రవహిస్తున్నవి

యింతవరకు ఈ జిల్లాలలో చాలభాగం జమీందార్లచేతుల్లో నుండి, కొన్ని కళాశాలలకిరం నిర్మించబడిన కొన్ని చిన్న ప్రాజెక్టులమినహా, యితర పనికాలంలో వ్యవసాయకరంగాను, ప్రాజెక్టులవిషయంలోను యేమీ అభివృద్ధి జరగక చాల వెనుకబడినప్రాంతాలుగా ఉండిపోయినవి కరువుకాటకాలవిషయంలో ఈ రెండు జిల్లాలు రాయలసీమకు యెంతమాత్రం తీసిపోవు అంటే అతిశయోక్తిగాదు రిజర్వాయర్లు రెగ్యులేటర్లుమొదలగు ప్రాజెక్టులు నోయంతో ఉన్న నీటిపనులను సవ్యంగా వినియోగించుకుంటే తప్ప ఈ ప్రాంతాల అభివృద్ధి వీలుపడదు

ఇటీవలనుండి తీవ్ర ప్రాంతంగాయున్న ఈ ప్రాంతాన్ని వాల్గొదుసంవత్సరాలకాలంలో సవ్యమైన పథకాల అమలుతో సవ్యవ్యాయములు చేయగల్గితే పైనపేర్కొనబడిన పథకాల ద్వారా జాదాపు రు 18,17,60,000 లు ఖర్చుతో ప్రస్తుతమున్న ఆయకట్టు 1,48,500 యకరాల భూమికి నీరు యిచ్చుటకు తోడుగా, అదనంగా యు 8 89,700 లు మొదటిపంటకు, యు 51,000 లు రెండవపంట క్రిందకు తీసుకురావచ్చు అంటే సగటున యకరానికి రు 285 అవుతుంది

ఈ జిల్లాలలోనున్న కొన్ని ముఖ్యమైన స్కీములు:

> విజయవాడ శాఖ యింజనీర్ల ద్వితీయ వార్షికోత్సవాలకు అధ్యక్షత వహించిన భవభీశ్వరం సూపరింటెండింగు యింజనీరు శ్రీ సి శేషావతారం గారి ఉపన్యాసంలోని భాగాలను వ్యాసరూపంలో ప్రచురిస్తున్నాం
>
> —సంపాదకుడు

చిన్నచిన్న నీటిపనులు

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు

ఇక తూర్పుపశ్చిమ గోదావరిజిల్లాలలో తాండవ, పంప, యేలేరు, యర్రకాల్వ మొదలగునవి చిన్నపనులలో ముఖ్యమైనవి గోదావరి ఆనకట్టలక్రింద ఈ రెండు జిల్లాలు పొగవుతున్నవనికి అవకాశం ఒకటేఉన్నది కాని ఈ ఆనకట్టలక్రింద పొగయ్యేభూమి రైత్వే రైనకు తూర్పుగా ఏలూరునుండి కాకినాడవరకు ఉన్నపన్నటి ప్రదేశము మాత్రమే. కాని రైత్వేరైనకు పశ్చిమ నిర్మించుట తీసుకొనవసరం

తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో యిరిగేషను స్కీములు.

	ఖర్చు	ఆయకట్టు క్రొత్తది	పాతది
1 యర్రకాల్వమీద:			
అప్పలరాయుడు గూడెంద్రగిర రిజర్వాయరు.	1,67,03 000	46 000	8130
వైనేరుకు అడ్డంగా రిజర్వాయరు	49 44 000	77,000	—
రాజవరందగర యర్రకాల్వకు ఆనకట్ట	14,81 000	3,000	—
అందగనాలవల్లి రిజర్వాయరు స్కీము	8 42 000	720	—
అక్కచరం దగ్గర ఆనకట్టస్కీము.	1 52 700	1,050	—
యేలేరు రిజర్వాయరు స్కీము	2 75 00 000	35 500	80 000
(రెండవ పంటకు)		2402	—
పంప రిజర్వాయరు స్కీము